నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 23 నవంబర్ 2023 | SIDDIPET | పేజీలు : 12
THURSDAY, NOVEMBER 23, 2023 | | PAGES


మిరుదొడ్డి: అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు



కూడవెల్లి రామలింగేశ్వరాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

# దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తం

**దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా** చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మిరుదొడ్డి, అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన రోడ్ షోల్లో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అక్బర్‌పేట–భూంపల్లిలో మండల కార్యాలయాలు నిర్మిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో మండల సమాఖ్య భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కూడవెల్లి రామలింగేశ్వరాలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. మాయమాటలు చెప్పి దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలకు చేసిందేమీలేదని,ఆయన వట్టి కోతల రాయుడని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కోసం అరిగోస పడ్డామని గుర్తుచేశారు. ఓట్లంటే మూడొద్దుల పండుగ కాదని, ఐదేండ్ల మన భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్నారు. ప్రాణాపాయం నుంచి బయటపడిన కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలిచి ఆయన్ను గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. – దుబ్బాక/మిరుదొడ్డి, నవంబర్ 22

- అక్బర్‌పేట-భూంపల్లిలో మండల కార్యాలయాలు నిర్మిస్తాం
- కొత్త ప్రభాకర్‌రెడ్డి చావు నుంచి బయటపడ్డారు..
- ఆయనకు ఓటేసి గెలిపించాలి..
- బీజేపీ ఎమ్మెల్యే కోతలరాయుడు.. ఆయన చేసిందేమీ లేదు..
- మూడొద్దుల పండుగ కాదు.. ఐదేండ్ల భవిష్యత్ కావాలి
- కాంగ్రెస్ సర్కారులో విద్యుత్ కోసం అరిగోస పడ్డాం..
- ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రాల్లో రోడ్ షోల్లో పాల్గొన్న మంత్రి
- ప్రభంజనంలా తరలివచ్చిన జనం

12

గులాబీ దండు కదిలింది





మిరుదొడ్డిలో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు రోడ్‌షోకు భారీగా హాజరైన ప్రజలు



దుబ్బాక టౌన్: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న దుబ్బాక భవన నిర్మాణ సంఘం సభ్యులు

# మోసపోవద్దు

12

## అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- దుబ్బాకను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా: బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- గులాబీ పార్టీకి మద్దతు తెలిపిన భవన నిర్మాణ సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు



కొండాపూర్‌లో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

# ఢిల్లీ పార్టీలను బొందపెడదాం

## ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం

- సంక్షేమ ఫలాలు అందని ఇల్లులేదు
- లక్ష ఓట్ల మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకుందాం..
- నాడు గతుకుల గజ్వేల్.. నేడు బతుకుల గజ్వేల్
- రైతుబంధు, రైతుబీమా..అన్నదాతకు ధీమా
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- జగదేవ్‌పూర్ మండలంలో జోరుగా ప్రచారం
- పెద్దఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

12



జగదేవ్‌పూర్ మండలం అంతాయగూడెంలో బోనాలతో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

# కరీంనగర్‌లో చెల్లని పొన్నం హుస్నాబాద్‌లో చెల్లుతడా?

10

- వొడితెల సతీశ్‌కుమార్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి
- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం